


ప్యారడైజ్ హోటల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సాజిద్ జావిద్, తదితరులు

## ప్యారడైజ్‌లో బ్రిటీష్ హైకమిషనర్ విందు

మోండ: బ్రిటీష్ హైకమిషనర్ (సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ బిజినెస్ ఇన్నోవేషన్ అండ్ స్కిల్స్ యునైటెడ్ కింగ్‌డం ప్రభుత్వం) సాజిద్ జావిద్ సికింద్రాబాద్ ప్యారడైజ్ హోటల్‌లో తన బృందం సభ్యులు, హైదరాబాద్ పబ్లిక్‌స్కూల్ విద్యార్థులతో కలిసి విందు ఆరగించారు. గురువారం మధ్యాహ్నం 12:50 గంటలకు డిప్యూటీ హైకమిషనర్ ఆండ్రూ మేక్ అలిస్టర్‌తో కలిసి ప్యారడైజ్‌కు వచ్చిన ఆయనకు హోటల్ యజమాని ఇమ్మతీ అలీ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంటకాలను రుచి చూసిన ఆయన చాలా బాగున్నాయంటూ నిర్వాహకులకు కితాబిచ్చారు. అనంతరం బేగంపేట్ పబ్లిక్‌స్కూల్‌కు వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఇంటెలిజెన్స్, రాంగోపాల్‌పేట్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.